www.aksharadarbar.com
గురువారం 24, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :221 | పేజీలు : 05 | వెల : 05

ఏసీబీ వలలో అవినీతి అధికారులు

- రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- పీఆర్ ఈఈ దిలీప్, ఏటీవో చంద్రశేఖర్, యూడీసీ శోభారాణిపై కేసు
- భూపాలపల్లి జిల్లాలో కలకలం

03

పాడు పోలీస్!

బరితెగిస్తున్న కొందరు కీచక ఖాకీలు

ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు దారి తప్పుతున్నారు. క్రమశిక్షణతో మెలగాల్సిన డిపార్ట్ మెంట్‌లో విచక్షణ మరిచి పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. మహిళలతో అక్రమ సంబంధాలు నడుపుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. మరికొందరు మైనర్లపైనా అఘాయిత్యాలకు ఒడిగడుతూ అభాసుపాలవుతున్నారు. తమ కోరిక తీర్చకుంటే తోటి సిబ్బందిపైనే బరి తెగించి బెదిరింపులకు పాల్పడుతూ కామవాంఛ తీర్చుకుంటున్నారు. కీచక పోలీసులపై ఉన్నతాధికారులు వేటు వేస్తున్నా, సర్వీస్ నుంచి తొలగిస్తున్నా.. వంకర బుద్ధి మారడంలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు పోలీస్ శాఖ పరువును బజారుకీడుస్తున్నాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు మాయని మచ్చగా మిగులుతున్నాయి. తాజాగా కాజీపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్‌పై పోక్సో కేసు నమోదవడం కమిషనరేట్ పరిధిలో కలకలం రేపింది. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న పోలీసు అధికారే బాలికపై అసభ్యంగా ప్రవర్తించడం చర్చకు దారితీసింది.

– అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- మహిళలపై లైంగిక దాడులు, వివాహేతర సంబంధాలు
- మైనర్లపైనా అఘాయిత్యాలు
- పలువురు ఎస్సైలు, సీఐలపై పోక్సో కేసులు
- వేటు పడుతున్నా మారని వంకర బుద్ధి
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుస ఘటనలు
- డిపార్ట్‌మెంట్‌కి తలవంపులు తెస్తున్న ఆఫీసర్లు..
- అసహ్యించుకుంటున్న ప్రజలు

02

పేటకు నేనే మేస్త్రీ!

సీఎంఆర్ పాసింగ్‌లో 'విండ్' దందా

ధాన్యాగారం. ఇక్కడ ప్రధాన పంట వరి. దీంతో ధాన్యం దిగుబడుల్లో ఈ రెవెన్యూ డివిజన్ అగ్రభాగాన ఉంటుంది. ఈ నేపథ్యంలో రైస్ మిల్లులు ఎక్కువగా వెలిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఇది. దీంతో పౌరసరఫరాల శాఖ ప్రతి సంవత్సరం ఖరీఫ్, రవి సీజన్లలో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ఇక్కడి రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ రైస్ మిల్లుల యజమానుల నుంచి సీఎంఆర్ సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ ఈ డివిజన్ లో రెండు మండల కేంద్రాల్లో గోదాములు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రైస్ మిల్లర్స్ ప్రతి సీజన్ లో కొన్ని వందల ఏసీకే (ఒక్కో ఏసీకే 290 క్వింటాళ్లు)ల సీఎంఆర్ ను ఈ గోదాముల్లో డెలివరీ చేస్తున్నారు. ఇంకేముంది ఈ గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ కు విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) అక్రమాలకు అంతు లేదని తెలిసింది. పేటకు నేనే మేస్త్రి అనే రీతిలో ఈయన గారి వసూళ్ల పర్వం సాగుతున్నట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో ఒక్కో ఏసీకేకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు కూడా ముడుపులు తీసుకుని టెస్టింగ్ లేకుండా సీఎంఆర్ పాసింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఎనిమిదేళ్ల నుంచి ఈ అవుట్ సోర్సింగ్ 'విండ్' దందా సాగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ సంపాదనను ఇతను రియల్ ఎస్టేట్ వంటి బిజినెస్ లో పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలిసింది. - అక్షరదర్బార్, నర్సంపేట

- దీర్ఘకాలికంగా ఒకే డివిజన్ లోని గోదాముల వద్ద విధులు
- ఈ డివిజన్ పరిధిలో రెండు చోట్ల సివిల్ సప్లై సీఎంఆర్ సేకరణ
- సీఎంఆర్ పాసింగ్ కు కొన్ని సందర్భాల్లో ఒక్కో ఏసీకేకు రూ.50 వేల కలెక్షన్
- ప్రతి సీజన్ లో రూ.లక్షల వసూలు.. టెస్టులు లేకుండా పాసింగ్
- అక్రమార్జనతో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు
- పౌరసరఫరాల సంస్థలోని ఓ టీఏ వ్యవహారం ఇది

04

రాష్ట్ర ఆర్థికస్థితి బాగోలేదు

ప్రభుత్వానికి సహకరించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

05

గొడుగు.. కోడి

- కొండా మురళి జన్మదినం సందర్భంగా వినూత్న కానుక
- వీధి వ్యాపారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

03

పాడు పోలీస్!

బరితెగిస్తున్న కొందరు కీచక ఖాకీలు

- మహిళలపై లైంగిక దాడులు, వివాహేతర సంబంధాలు..
- మైనర్లపైనా అఘాయిత్యాలు
- పలువురు ఎస్సైలు, సీఐల పోక్సో కేసులు
- వేటు పడుతున్నా మారని వంకర బుద్ధి
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుస ఘటనలు
- డిపార్ట్మెంటుకి తలవంపులు తెస్తున్న ఆఫీసర్లు..
- అసహ్యించుకుంటున్న ప్రజలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు దారి తప్పుతున్నారు. క్రమశిక్షణతో మెలగాల్సిన డిపార్ట్ మెంట్‌లో విచక్షణ మరిచి పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. మహిళలతో అక్రమ సంబంధాలు నడుపుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. మరికొందరు మైనర్లపైనా అఘాయిత్యాలకు ఒడిగడుతూ అభాసుపాలవుతున్నారు. తమ కోరిక తీర్చకుంటే తోటి సిబ్బందిపైనే బరి తెగించి బెదిరింపులకు పాల్పడుతూ కామవాంఛ తీర్చుకుంటున్నారు. కీచక పోలీసులపై ఉన్నతాధికారులు వేటు వేస్తున్నా, సర్వీస్ నుంచి తొలగిస్తున్నా.. వంకర బుద్ధి మారడంలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు పోలీస్ శాఖ పరువును బజారుకీడుస్తున్నాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు మాయని మచ్చగా మిగులుతున్నాయి. తాజాగా కాజీపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్‌పై పోక్సో కేసు నమోదవడం కమిషనరేట్ పరిధిలో కలకలం రేపింది.

బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న పోలీసు అధికారే బాలికపై అసభ్యంగా ప్రవర్తించడం చర్చకు దారితీసింది.

వరుస ఘటనలు

- గత ఏడాది గీసుగొండ సీఐగా పనిచేసిన రాయల వెంకటేశ్వర్లు తన సర్కిల్ పరిధిలోని ఓ మహిళా ఎస్సైతో అక్రమ సంబంధం నడిపి అడ్డంగా బుక్కయ్యాడు. వీరిద్దరి బాగోతం రచ్చకెక్కడంతో అప్పటి వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ సీఐ, మహిళా ఎస్సైపై సస్పెన్షన్ వేటు వేశారు.
- గతంలో మరిపెడ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తన స్టేషన్‌లో విధులు నిర్వహించే ఓ మహిళా ట్రైనీ ఎస్సైపై కన్నేసి ఆమెను వేధింపులకు గురిచేశాడు. అంతేగాక అర్ధరాత్రి పెట్రోలింగ్ ఉందంటూ లేడీ ఎస్సైని తన వాహనంలో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధిత కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదుచేయగా ఎస్సై శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేశారు.
- సీఐడీ విభాగంలో పనిచేసిన సీఐ బీ రవీందర్ అదే విభాగంలోని ఓ మహిళా సీఐతో అక్రమ సంబంధం పెట్టుకొని దొరికిపోయాడు. మహిళా సీఐ భర్త (తాను కూడా పోలీస్ శాఖలో సీఐ) ఫిర్యాదు మేరకు రవీందర్ పై సుబేదారి పీఎస్‌లో కేసు నమోదుచేశారు.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న సీఐ సంపత్ కేయూ పరిధిలో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమె కూతురుపైనా అత్యాచారం చేశాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా కేయూ పీఎస్‌లో పోక్సో కేసు నమోదైంది.
- కేయూ పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఎస్సై అనిల్ మరో ప్రభుత్వశాఖలో పనిచేస్తున్న ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురిచేశాడు. సదరు మహిళ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదు చేశారు.
- స్పెషల్ బ్రాంచ్‌లో సీఐగా పనిచేసిన తిరుపతినాయక్ చింతగట్టు సమీపంలోని అతిథి గృహంలో మహిళతో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెళ్లేసరికి సదరు మహిళను తప్పించాడనే ఆరోపణలున్నాయి. అనంతరం పోలీసులు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ తన సర్వీస్ రివాల్వర్ చూపించి తోటి మహిళా కానిస్టేబుల్‌ను బెదిరించి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టిన ఉదంతం సభ్యసమాజాన్ని నివ్వెరపరిచింది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఆర్టికల్ 311 ప్రకారం ఎస్సై భవానీసేన్‌ను సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగించింది.
- వరంగల్ జిల్లా మామునూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రమేష్ తనకు భార్య ఇద్దరు పిల్లలు ఉండగా మరో వివాహితను తీసుకెళ్లిపోయాడు. రూ.3 లక్షల నగదు, పది తులాల బంగారం పట్టుకెళ్లడంతో కానిస్టేబుల్ భర్త మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయగా కేసు నమోదుచేశారు.
- తాజాగా కాజీపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్‌పై పోక్సో కేసు నమోదవడం కమిషనరేట్ పరిధిలో కలకలంరేపింది. ఓ అపార్ట్ మెంట్లో నివసిస్తున్న పోలీస్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అదే ప్రాంతంలో ఉంటున్న బాలికపై కన్నేసి అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. బాలిక తప్పించుకుని తల్లికి విషయం చెప్పగా ఆమె ఫిర్యాదు మేరకు కాజీపేట పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.

దీపావళి ధమాకా..

- సింగరేణి కార్మికులకు భారీగా పండుగ బోనస్
- ఒక్కో కార్మికుడికి రూ. 93750
- రూ.358 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- రేపు అకౌంట్లలోకి నగదు జమ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

అక్షరదర్బార్, హైదరాబాద్: దసరా సందర్భంగా సింగరేణి సంస్థ లాభాల్లో వాటా కింద ఒక్కో కార్మికునికి రూ.లక్షా 90 వేల బోనస్ అందించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ దీపావళికి కూడా భారీగా బోనస్ ప్రకటించింది. ప్రతి దీపావళికి సింగరేణి యాజమాన్యం పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (PLR) కింద కార్మికులకు బోనస్ ఇస్తుండగా.. ఈ ఏడాది 93 వేల 750 రూపాయలు చెల్లించేందుకు సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు.. రూ.358 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్టుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కాగా.. శుక్రవారం (అక్టోబర్ 25న) కార్మికుల అంకౌంట్లలోకి డబ్బులు జమకానున్నాయని స్పష్టం చేశారు. ఈ బోనస్‌తో సంస్థలోని 42 వేల మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. అయితే.. సెప్టెంబర్ 29న ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోల్ ఇండియా అధికారులు చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కార్మికులకు పండుగ బోనస్‌గా లక్ష రూపాయలు చెల్లించాలని కార్మిక సంఘాలు పట్టుబట్టాయి. గతేడాది దీపావళి బోనస్‌గా.. 85 వేల 500 రూపాయలు ఇచ్చారు. దీంతో.. ఈసారి, గతేడాది బోనస్ డబ్బులకు 8250 కలిపి మొత్తంగా రూ.93,750 చెల్లిస్తామని యాజమాన్యాలు ఓ నిర్ణయానికి వచ్చాయి. దీంతో కార్మికులకు ఈసారి దీపావళి బోనస్ భారీగానే అందనుంది.

దవాఖాన వెళ్లి వస్తూ..

ఆర్టీసీ బస్సులో మహిళ మృతి

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ఘటన

అక్షర దర్బార్, కమలాపూర్ : జ్వరంతో బాధపడుతున్న మహిళ దవాఖానకు వెళ్లి తిరిగి వస్తూ బస్సులోనే ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాద ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వంగపల్లికి చెందిన అంకిళ్ల కవిత (39) నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. చికిత్స నిమిత్తం భర్త వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అనంతరం తిరిగి ఆర్టీసీ బస్సులో ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామానికి రాగానే భార్యను లేపడంతో ఎంతకీ లేవలేదు. అప్పటికే ఆమె మృతి చెందిందని తెలియడంతో భర్త కన్నీటి పర్యంతమయ్యారు.

95 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- కొమ్మాల మారుతీ రైస్ మిల్లులో టాస్క్ ఫోర్స్, గీసుగొండ పోలీసుల దాడులు
- రూ. 2.47 లక్షల విలువైన పీడీఎస్ బియ్యం పట్టివేత
- నిందితుడిపై కేసు నమోదు

అక్షరదర్బార్, గీసుగొండ: అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం, గీసుగొండ పోలీసులు దాడులు చేశారు. గీసుగొండ పీఎస్ పరిధిలోని విశ్వనాథపురం (కొమ్మాల)లోని మారుతీ రైస్ మిల్లులో నిల్వచేసిన రూ. 2,47,000 విలువ గల మొత్తం 95 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు యజమాని జిలూరి వేణును అరెస్ట్ చేశారు. కొమ్మాల చుట్టుపక్కల గ్రామాల నుండి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. నిందిడితోపాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం గీసుగొండ పోలీసులకు అప్పగించినట్లు వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధు సూధన్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజు సిబ్బంది ఉన్నారు.

బియ్యం పట్టుకున్న పోలీసులు

లక్ష్మీనారాయణకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దొంతి

కాంగ్రెస్‌లో చేరికలు

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లవెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిప్పని లక్ష్మి నారాయణ గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ మండల కార్యదర్శి జెట్టి రామూర్తి నాయకులు మాజీ ఎంపీటీసీ గుండాల రాజకొమురయ్య మాజీ ఉప సర్పంచ్ వద్లురి రమేష్ మాజీ విద్యాకమిటి చైర్మన్ కోడూరు రాయసాబ్ పాల్గొన్నారు

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో గ్రామస్తులు

బుగులోని జాతర కమిటీ నియామకం

జాతర కమిటీ చైర్మన్ గా వెంకటస్వామి

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రతి యేటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా రొంటాల వెంకట స్వామి, డైరెక్టర్లుగా మునిగల పాపారావు (జూబ్లీనగర్), కుర్మాచలం వెంకటేశ్వర్లు (తిరుమలగిరి) సుంకు జితేందర్ (తిరుమలగిరి), సుంకరి అనిత (తిరుమలగిరి), చింతల బిక్షపతి (జగ్గయ్యపేట), మంద శివ(సుల్తాన్ పూర్), కడవెన భాస్కర్ (వెంకటేశ్వర్ల పల్లి), కారట్లపల్లి రాజేందర్ (గోరి కొత్తపల్లి) ఎన్నికయ్యారు. అనంతరం పలువురు నాయకులు, గ్రామస్తులు, జాతర డైరెక్టర్లు చైర్మన్ వెంకటస్వామిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, పిఎసి ఎస్ డైరెక్టర్ చల్లగురుగుల సుదర్శన్,జిల్లా నాయకులు గంగుల రమణారెడ్డి,మండల నాయకులు కానుగంటి బ్రహ్మం,గంట గోపాల్, పల్నాటి శ్రీను, కుక్కల విష్ణు,మండల తిరుపతి, కార్యక ర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

జాతర అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్ వెంకటస్వామి

బుగులోని జాతర కమిటీ చైర్మన్ గా తనకు పదవీ బాధ్యతలు కల్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావుకు రుణపడి ఉంటాను. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, జాతర డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ జాతర అభివృద్ధికి కృషి చేస్తా.

ఏసీబీ వలలో అవినీతి అధికారులు

- రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- పీఆర్ ఈఈ దిలీప్, ఏటీవో చంద్ర శేఖర్, యూడీసీ శోభారాణిపై కేసు
- భూపాలపల్లి జిల్లాలో కలకలం

లంచం తీసకుంటూ పట్టుబడిన అధికారులు

అక్షరదర్బార్, భూపాలపల్లి : అవినీతి నిరోధక శాఖ వలకు మూడు చేపలు చిక్కాయి. భూపాలపల్లి జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈఈ దిలీప్ కాంట్రాక్టర్ నుండి రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈఈ దిలీప్ తోపాటు కార్యాలయంలోని ఏటీవో చంద్రశేఖర్, యూడీసీ శోభారాణి సైతం ఏసీబీకి దొరికిపో యారు. జిల్లాలోని మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన కుంట సదానందం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం జరపగా బిల్లు చెల్లించేందుకు రూ.20 వేలు ఈఈ దిలీప్ డిమాండ్ చేశారు. గురువారం బాధితుడు కార్యాలయానికి వచ్చి రూ.20 వేలు ఈఈకి ఇవ్వగా ఇందులో నుండి చంద్రశేఖర్ రూ. 5 వేలు, శోభారాణి రూ.5 వేలు పంచుకున్నారు. దీంతో ముగ్గురు అవినీతి అధికా రులను ఏసీబీ వలపన్ని పట్టుకుంది.

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

తీవ్రంగా గాయపడిన గీత కార్మికుడు

అక్షర దర్బార్,దుగ్గొండి : దుగ్గొండి మండలం లోని మల్లంపల్లి పరిధి చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు గౌడ్ మల్లంపల్లిలోని తాటివనం లో తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమా దవశాత్తూ జారీ పడడంతో తీవ్ర గాయాలపాల య్యారు. గమనించిన స్థానికులు ఎంజీఎంకు తరలించారు. గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం అధ్యక్ష కార్య దర్శులు గుండెబోయిన రమేష్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

తొర్రూరు మార్కెట్ చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి

తిరుపతి రెడ్డిని సన్మినిస్తున్న ఎమ్మెల్యే యశస్విని

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతి రెడ్డిని నియమిస్తూ మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర సెక్రటరీ రఘునందన్ రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల తిరుపతి రెడ్డి చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా దంతాలపల్లి మండలానికి చెందిన బట్టు నాయక్, కమిటీ మెంబర్లు నియమితులయ్యారు. కాగా, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటచారి, రేణికుంట్ల విశ్వప్రసాద్, సామ రామ్మూర్తి పాలకుర్తి శాసనస భ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా, వారిని ఎమ్మెల్యే సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు.

సురేందర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్, పరకాల: కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు మెహెరోలియా సురేందర్, అల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సోద రామకృష్ణను పరకాల నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వాల్మీకి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.విజయ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు సందీప్, పరకాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి, పరకాల మండల పట్టణ అధ్యక్షులు గడ్డం శివ కుమార్, రెండో వార్డ్ కోఆర్డినేటర్ బొచ్చు జెమిని, ఆత్మకూర్ కోఆర్డినే టర్ ఉడుత రాజేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



కోడి, గొడుగును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గొడుగు..కోడి

- కొండా మురళి జన్మదినం సందర్భంగా వినూత్న కానుక
- వీధి వ్యాపారులకు పంపిణీచేసిన కాంగ్రెస్ నాయకులు

అక్షరదర్బార్, వరంగల్ : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, కొండా అభిమానులు నిన్న వరంగల్ తూర్పులో బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈక్రమంలోనే కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్ పర్యవేక్షణలో గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బండి రాజ్‌కుమార్ వినూత్నంగా కానుక అందజేశారు. వీధి వ్యాపారులతోపాటు రోడ్డు వెంట కూరగాయలు, పండ్లు, పాన్ షాప్‌లు, హోటల్, చికెన్ సెంటర్లలో పనిచేసేవారికి ఒక గొడుగు, కోడిని పంపిణీ చేసి కొండా కుటుంబంపై తమ అభిమానం చాటుకున్నారు. గొడుగు, కోడి పంపిణీ వార్త తూర్పు నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. కార్యక్ర మంలో కొండమీది రాజన్ బాబు, బండి రాజ్ కుమార్, రాజు, క్రాంతి, వంశీ, సందీప్ సురేష్, క్రాంతి, వెంకటేష్, సచిన్ తదిత రులు పాల్గొన్నారు.

నవంబర్ 2న బీసీ సదస్సు

అక్షరదర్బార్, మహబూబాబాద్: తెలంగాణ బీసీ కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సామాజికవర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వ హించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమశాఖ అధికారి నరసింహస్వామి గురువారం తెలిపారు. ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ మేరకు నవంబర్ 2వ తేదీన హనుమ కొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధి కారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. అన్ని కులాల, సామాజిక వర్గాలు సర్వే పై వారి వారి కులాల్లో ఉన్న సమస్యలు, అభ్యర్థనలపై వినతిపత్రాలు అందజేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని సామాజికవర్గాల కులాల ప్రతినిధులు గమనించి ఈ సమావే శంలో పాల్గొనవచ్చని నరసింహస్వామి గురువారం పేర్కొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్,మహాదేవపూర్ : కాళేశ్వరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. గురువారం ఆలయ కార్యనిర్వాహన కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరం వచ్చే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, పంచాయతీరాజ్ ఈ ఈ దిలీప్, ఆలయ కార్యనిర్వాహణాధికారి మారుతి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దుగ్గొండి అధ్యక్షుడిగా ఆరే జయపాల్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా ఆరే జయపాల్ రెడ్డిని నియమించినట్లు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో వచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబ రావు గారికి ధన్యవాదములు తెలిపారు.

- దీర్ఘకాలికంగా ఒకే డివిజన్ లోని గోదాముల వద్ద విధులు
- ఈ డివిజన్ పరిధిలో రెండు చోట్ల సివిల్ సప్లై సీఎంఆర్ సేకరణ
- సీఎంఆర్ పాసింగ్ కు కొన్ని సందర్భాల్లో ఒక్కో ఏసీకేకు రూ.50 వేల కలెక్షన్
- ప్రతి సీజన్ లో రూ.లక్షల వసూలు.. టెస్టులు లేకుండా పాసింగ్
- అక్రమార్జనతో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు
- పౌరసరఫరాల సంస్థలోని ఓ టీఏ వ్యవహారం ఇది

పేటకు నేనే మేస్త్రీ!

సీఎంఆర్ పాసింగ్‌లో 'వింద్' దందా

అక్షరదర్బార్, నర్సంపేట :

నర్సంపేట ధాన్యాగారం. ఇక్కడ ప్రధాన పంట వరి. దీంతో ధాన్యం దిగుబడుల్లో ఈ రెవెన్యూ డివిజన్ అగ్రభాగాన ఉంటుంది. ఈ నేపథ్యంలో రైస్ మిల్లులు ఎక్కువగా వెలిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఇది. దీంతో పౌరసరఫరాల శాఖ ప్రతి సంవత్సరం ఖరీఫ్, రవి సీజన్లలో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ఇక్కడి రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ రైస్ మిల్లుల యజమానుల నుంచి సీఎంఆర్ సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ ఈ డివిజన్ లో రెండు మండల కేంద్రాల్లో గోదాములు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రైస్ మిల్లర్స్ ప్రతి సీజన్ లో కొన్ని వందల ఏసీకే (ఒక్కో ఏసీకే 290 క్వింటాళ్లు)ల సీఎంఆర్ ను ఈ గోదాముల్లో డెలివరీ చేస్తున్నారు. ఇంకేముంది ఈ గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ కు విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) అక్రమాలకు అంతు లేదని తెలిసింది. పేటకు నేనే మేస్త్రి అనే రీతిలో ఈయన గారి వసూళ్ల పర్వం సాగుతున్నట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో ఒక్కో ఏసీకేకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు కూడా ముడుపులు తీసుకుని టెస్టింగ్ లేకుండా సీఎంఆర్ పాసింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఎనిమిదేళ్ల నుంచి ఈ అవుట్ సోర్సింగ్ 'వింద్' దందా సాగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ సంపాదనను ఇతను రియల్ ఎస్టేట్ వంటి బిజినెస్ లో పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలిసింది.

- పాసింగ్ లో అన్నీ తానై...

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇతను పనిచేస్తున్న డివిజన్ కు ధాన్యం దిగుబడులు, మిల్లింగ్, సీఎంఆర్ సేకరణలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక ఈయన విధులు నిర్వహిస్తున్న జిల్లాలో అవుట్ సోర్సింగ్ పై పౌరసరఫరాల సంస్థలో ఇతను సహా ముగ్గురు టీఏలు అవుట్ సోర్సింగ్ పద్ధతిన పౌరసరఫరాల సంస్థలో కొనసాగుతున్నారు. వీరిలో ఈ జిల్లాలో ఈయనే సీఎంఆర్ పాసింగ్ లో అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ఆముదాన్ అధికంగా ఉండటంతో ఎనిమిదేళ్లుగా ఒకే డివిజన్ లో టీఏగా విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో ఇతను పనిచేస్తున్న సివిల్ సప్లై గోదాములోకి సీఎంఆర్ రూపంలో నాణ్యతలేని బియ్యం చేరుతున్నాయనేది గట్టి టాక్ ఉంది. పౌరసరఫరాల సంస్థలో గల ఉమ్మడి జిల్లాలోని టీఏలకు నాయకత్వం వహిస్తున్న ఈయన సీఎంఆర్ పాసింగ్ లో తాను పనిచేస్తున్న జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో కూడా సీఎంఆర్ పాసింగ్ ఫిక్స్ డ్ రేటు పక్కాగా అమలయ్యేలా డామినేట్ చేస్తున్నట్లు తెలిసింది. సీఎంఆర్ పాసింగ్ లో అగ్రబాగాన ఉంటున్న ఈ టీఏ కొన్ని సందర్భాల్లో ఒక్కో ఏసీకేకు రూ.50 వేల చొప్పున కూడా తీసుకుని ఎలాంటి పరీక్షలు, పరిశీలన లేకుండా సీఎంఆర్ రూపంలో క్వాలిటీ లేని, రీసైకిలింగ్ బియ్యాన్ని పాసింగ్ చేసి సివిల్ సప్లై గోదాముల్లోకి చేర్చుతున్నట్లు సమాచారం. క్వాలిటీ లేని బియ్యం పాసింగ్ లో ఒక్కో ఏసీకేకు రూ.30వేలకు తగ్గకుండా రూ.50 వేల వరకు వసూలు చేస్తూనే నాణ్యత గల బియ్యానికి కొర్రీల పేరుతో ఏసీకేకు రూ.10వేలకు తగ్గకుండా ఈయన వసూలు చేస్తున్నట్లు తెలిసింది. 0 ఇలా తన రూటే సెప'రేట్' అనే రీతిలో ఒక్కో సీజన్ లో పెద్ద మొత్తంలో అంటే రూ.లక్షల్లో ఆదాయాన్ని గడిస్తున్నట్లు సమాచారం.

ఉన్నతాధికారుల ఆశీస్సులు!

తన దారి రహదారి అనే విధంగా అక్రమార్జన కోసం ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న ఇతను పౌరసరఫరాల సంస్థలోనూ ఉన్నత స్థాయిలో పరిచయాలు ఉన్నాయని రీతిలో మెయింటెన్ చేస్తుండటం చర్చనీయాంశమైంది. వరంగల్ మహానగరంలో హనుమకొండ చింతగట్టు సమీపంలోని ఎర్రగట్టుగుట్ట వద్ద విశాలమైన ఓ భవనం నిర్మించుకున్న పేట టీఏ సివిల్ సప్లై గోదాముల వద్ద పాసింగ్ పేరుతో అక్రమంగా ఆర్జిస్తున్న ఆదాయాన్ని తాను నివసిస్తున్న ప్రాంతంలో రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పెట్టుబడిగా పెడుతున్నట్లు తెలిసింది. కొందరు భాగస్వాములతో కలిసి రియల్ ఎస్టేట్ రంగంలో కొనసాగుతున్న ఈయన కొన్ని సెటిల్మెంట్లలోనూ ముందు నిలుస్తున్నట్లు సమాచారం. కలెక్షన్ల 'వింద్' దందాకు పౌరసరఫరాల సంస్థలోని ఉన్నతాధికారుల హెల్ప్ ఉన్నట్లు ప్రచారంలో ఉంది. అంతేకాదు గతంలో ఇక్కడ పనిచేసి ప్రస్తుతం పౌరసరఫరాల సంస్థ కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారి ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయని ఈ టీఏ ఓపెన్ గా చెప్పుకుంటుండటం కొసమెరుపు.

రేపటి సంచికలో మరిన్ని వివరాలు

మెడికల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో యంబిబిఎస్ రెండో సంవత్సరం మెడికల్ విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యంబిబిఎస్ విద్యార్థులు ఈరోజు మొదటిరోజు వంద పడకల ఆసుపత్రిలో ప్రొఫెసర్లు, హెచ్.వో.డీ ల మరియు డాక్టర్ల పర్యవేక్షణలో పేషంట్లకు ట్రీట్మెంట్ చేసే విధానం, ఇతర మెలకువలు నేర్చుకునేందుకు వచ్చిన 88 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే సింగరేణి, డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి చేసేలా చూస్తానని అన్నారు. ముఖ్యంగా లెక్చరల్ హాల్, క్యాంటీన్ మరియు స్టేషనరీ, బస్సు సౌకర్యం, వైఫై, సీసీ రోడ్లు తదితర సౌకర్యాలు ప్రభుత్వ పరంగా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

అక్షర దర్బార్,కేసముద్రం : భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దళ్వాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. వివాహం, ప్రసూతి కానుకలను 50 వేలకు పెంచాలని, సహజ మరణానికి కార్మికుల కుటుంబాలకు అందాల్సిన నష్టపరిహారాన్ని ఐదు లక్షలకు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, నిర్మాణరంగ కార్మికులకు పనిముట్లు పంపిణీ చేయాలని, యాభైఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోగడ్డం శ్రీనివాస్,గుగులోత్ రవి,రంగమ్మ,వర్ష,వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థికస్థితి బాగోలేదు

- ప్రభుత్వానికి సహకరించాలి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో సీఎం సమావేశం
- సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీ ..

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్ర ఆర్థిక స్థితి బాగోలేదని.. ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగులను కోరారు. గురువారం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో సీఎం సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలను సావదానంగా విన్నారు. ఈసందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఆర్థికేతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీ వేస్తామని అన్నారు. చైర్మన్‌గా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. రేపు సాయంత్రంలోపు డీఏపై ప్రభుత్వం స్పష్టత ఇస్తుందని సీఎం తెలిపారు. భేటీ అనంతరం జేఏసీ సెక్రటరీ జనరల్ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. 11 ఏండ్ల తర్వాత సుహృద్భావ వాతావరణంలో ఉద్యోగులతో చర్చలు జరిగాయని, గతంలో ఎన్నడూ ఇలాంటి చర్చలు జరగలేదన్నారు. ఉద్యోగుల 51 డిమాండ్లపై ముఖ్యమంత్రి చర్చించారని తెలిపారు. 317 జీవో, హెల్త్‌కార్డులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస్ విధానంపై చర్చలు జరిగాయని తెలిపారు. దీపావళి తర్వాత కేబినెట్ సబ్ కమిటీ ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తుందని ఆయన వెల్లడించారు.

రైతుల కోసం జైలుకైనా రెడీ

- చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు మిగలడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

అక్షరదర్బార్, ఆదిలాబాద్ : రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా మిగలడని హెచ్చరించారు. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్నంద◌ుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ ఘాటుగా హెచ్చరించారు.

కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య

అక్షరదర్బార్, సికింద్రాబాద్ : వరంగల్, మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని ఎంపీలు బలరాంనాయక్, డాక్టర్ కడియం కావ్య కోరారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరంగల్, మానుకోట పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో చేపట్టాల్సిన కొత్త రైల్వే లైన్లు, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లెవల్ క్రాసింగ్ గేట్లు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు తదితర అంశాలను ఎంపీలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీల అంశాలపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు రానున్న బోర్డు మీటింగ్‌లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

రైల్వే జీఎంతో మాట్లాడుతున్న ఎంపీ బలరాం నాయక్

మృతుడి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కోడెపాక ఐలయ్య (45) బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జుంకాజువ్వ కుమారస్వామి, తలగంప రాజు, కోడెపాక ఐలయ్య, బుర్ర సురేందర్, పాడి వివేక్ రెడ్డి, గుర్రాల సాంబరెడ్డి, నాగూర్ల శ్రీనివాసరావు, తిప్పర్తి తిరుపతి రెడ్డి, కోడెపాక రాజమౌళి, జన్ను స్వామి, బుర్ర రఘు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పరకాలలో బీజేపీ సభ్యత్వ నమోదు

సభ్యత్వం అందజేస్తున్న ఎర్రం రామన్న

అక్షర దర్బార్, పరకాల : భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం గురువారం రోజు హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని 44వ బూత్ లో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రం రామన్న మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా బిజెపి పార్టీ కార్యకర్తలు ఉన్నారని, నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలతో యువత కుల, మతాలకు అతీతంగా బిజెపి పార్టీలో చేరుతున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల సత్యనారాయణ రావు, బూత్ కార్యకర్తలు వెంకటేష్, కిషోర్, కృష్ణమూర్తి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్ ఫోర్స్, పోలీసులు

పీడీఎస్ బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా జ్యోతి రైస్ మిల్లులో 60 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. వాటి విలువ .1,56,000 ఉంటుందని తెలిపారు. మిల్లు యజమాని భూషి రఘు (51) చుట్టుపక్కల గ్రామాల నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నాడని, ఎక్కువ లాభం పొందడానికి బయటి అధిక ధరకు అమ్ముతున్నాడని తెలిసింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీధర్ తెలిపారు.

నినాదాలు చేస్తున్న భూ నిర్వాసిత రైతులు

కేటాయించిన భూములను ప్లాట్లుగా చేయాలి

అక్షర దర్బార్,ఘనపురం మండలం, భూపాలపల్లి: తమకు కేటాయించిన స్థలంలో భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి ఇవ్వాలంటూ ఘనపురం మండలం నగరంపల్లి గ్రామ భూ నిర్వాసిత రైతులు సింగరేణి కాకతీయ ఓపెన్ కాస్ట్ త్రీ ప్రాజెక్టు ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్టు ప్రాజెక్టు కింద తమ భూములు కోల్పోయామని ఈ క్రమంలో సింగరేణి సంస్థ తమకు 5 ఎకరాల భూమిని కేటాయించి పట్టాలు కూడా ఇచ్చారని కానీ భూమిని చదును చేయకుండా వదిలిపెట్టారని అందులో ఇండ్లు నిర్మించుకునే పరిస్థితి లేదని, సింగరేణి అధికారులు స్పందించి భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి ఇవ్వాలని, లేకుంటే ఓపెన్ కాస్ట్ పనులను అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు.